క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

డిండి : రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్‌రెడ్డి నాయకులు సాగర్, గోవర్దన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ఏకల్ అభియాన్' పోటీలకు ఎంపిక



కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థులు

దేవరకొండ : ఈనెల 8నుండి 10వ తేదీ వరకు అఖిల భారత ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఖేల్కుద్(కబడ్డీ) ఆటల పోటీలకు జిల్లా నుంచి పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా అంచల్ అధ్యక్షుడు వనం జగదీశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో నిర్వహించే ఆటల పోటీల్లో జిల్లా నుంచి 11మంది విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను దక్షిణ తెలంగాణ ప్రశిక్షణ ప్రముఖ్ పంగునూరి లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనం సుజాత, దక్షిణ తెలంగాణ అభియాన్ ప్రముఖ్ శివకుమార్, వెంకటయ్య, అభినందించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి పార్లమెంట్‌కు పంపడాన్ని హర్షిస్తూ గురువారం దామరచర్ల మండల కేంద్రంలో ఎస్సీ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 30ఏళ్లుగా నలుగుతున్న ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో తీర్మానించడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందాల శంభయ్య, సందాల మధు, మేడి సందీప్, కాంత్రి, కోట ప్రసాద్, సైదులు, లక్ష్మణ్, నగేష్, సంపత్ పాల్గొన్నారు.

ఆర్చి కూల్చివేతపై ఫిర్యాదు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో సుమారు 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బేబీ వెంచర్ ప్రవేశ ద్వారంలో సుమారు 2003లో ప్రాచీన దేవరకొండ ఖిల్లా ఆకారంలో ఎవరి ప్లాట్‌కు ఇబ్బంది లేకుండా వెంచర్ యాజమాన్యం నిర్మించింది. కాగా గురువారం ఓ ప్లాట్ యజమాని బేబి ఆర్చిని కూల్చివేసి అదనపు స్థలాన్ని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో జేసీబీ సహాయంతో బీబితో ఆర్చిని కూల్చివేయడంపై పంచాయతి కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎంపీడీఓను వివరణ కోరగా పంచాయతీ అనుమతి లేకుండా గ్రామ పంచాయతీకి చెందిన ఆర్చిని కూల్చివేయడం సరైంది కాదని, ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పంచాయతీ కార్యదిర్వకి సూచించినట్లు తెలిపారు.

ఉపకార వేతనాల చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ నాగేశ్వర్‌రావు

కొండమల్లేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కల్పవల్లి ఉపకార వేతనాలకు సంబంధించిన చెక్కులను గురువారం ఎంఈఓ నాగేశ్వర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన నెల్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పవల్లి పేరుతో ప్రతి ఏడాది ప్రతిభ గల విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. 8, 9, 10 తరగతిలో ప్రతిభ చాటిన ఎస్సీ, ఎస్టీ, బాలికలను చదువులో ప్రోత్సహించేందుకు గాను ఒక్కో తరగతికి ఇద్దరు విద్యార్థులకు రూ.2వేలు, రూ.3వేలు, రూ.4వేల చొప్పున చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, సైదానాయక్, అశోక్ కుమార్, జానునాయక్, సరస్వతి, నీరజ, శ్రీనివాస్, సుధాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

యువత.. క్రీడాస్ఫూర్తిని చాటాలి



త్రిపురారం : నిడమనూరులో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు



చందంపేట : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్పీ మౌనిక



వేములపల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పోలీసులు

హాలియా: యువత క్రీడాపోటీల్లో పాల్గొనడం ద్వారా క్రీడాస్ఫూర్తిని చాటుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలోని భారతీయ సార్వత్రిక విద్యాలయం స్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 370 టీములు నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరందరికీ మండల, డివిజన్ పరిధిలో క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎస్పీ శరత్ చంద్ర పవార్ కబడ్డీ ఆడి యువతను ఉత్తేజపర్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్‌రావు, ప్రసాద్, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, పలు పాఠశాలల పీడీలు ఉన్నారు.

త్రిపురారం : క్రీడల్లో గెలుపు, ఓటములు స్ఫూర్తిగా తీసుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజ శేఖర్ రాజు క్రీడాకారులకు సూచించారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం 'మిషన్ పరివర్తన్-యువతేజం' కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలతో గ్రామీణ యువతకు పోలీసుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో హాలియా సీఐ జనార్దన్ గౌడ్, నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు, ప్రసాద్, వ్యాయమా ఉపాధ్యాయులు లచ్చయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

చందంపేట : డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణంలో యువత భాగస్వామ్యులు కావాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. 'మిషన్ పరివర్తన్ యువతేజం' కార్యక్రమంలో భాగంగా నేరెడుగొమ్ము మోడల్‌స్కూల్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

త్రిపురారం : యువత స్నేహభావంతో క్రీడా పోటీల్లో పాల్గొనాలని త్రిపురారం ఎస్ఐ వై ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఎంఈఓ రవి నాయక్, ప్రదానోపాద్యాయులు రవి కుమార్, విష్ణు కుమారు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు అన్నారు.గురువారం మండలంలోని మేడారం గ్రామంలో 'మిషన్ పరివర్తన్-యువతేజం' లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ,గుడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా గురువారం యువ తేజ కార్యక్రమాన్ని ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాల మేరకు అడవిదేవులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఎస్ఐ శేఖర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వరలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కొండమల్లేపల్లి : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య అన్నారు. మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి, ఎంఈఓ నాగేశ్వర్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంపోడు : యువతలో దేహదారుఢ్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎస్ఐ పసుపులేటి మధు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'మిషన్ పరివర్తన్- యువతేజం' కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలలో కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాగిణి, పీఈటీ సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

చింతపల్లి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు 'మిషన్ పరివర్తన్ యువతేజం' కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల యువతకు శుక్రవారం నుంచి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో ఎస్ఐ యాదయ్య తెలిపారు. చింతపల్లి సాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో ఈ క్రీడలు ప్రారంభమవుతాయని క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలన్నారు.

పెద్దవూర: యువకులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని నాగార్జునసాగర్ సీఐ బీషన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, ఫిజికల్ డైరెక్టర్లు శివరాం, మురళీ, లెనిన్, రామయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

వేములపల్లి : పోలీసుశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. యువత పెడదారి పట్టకుండా 'మిషన్ పరివర్తన్- యువతేజం' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కబడ్డీ పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్, ఎస్ఎస్‌యువ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలను ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరలక్ష్మీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది అంజి, మంగ్యా, క్రీడాకారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వృద్ధ దంపతులు

మిర్యాలగూడ : గత కార్యదర్శి జారీ చేసిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని చించివేసిన పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని కోతునూ లావూడితండాకు చెందిన వృద్ధ దంపతులు పానుగోతు హుస్సేన్, బుజ్జిలు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తుంగపాడు లావూడి తండా గ్రామపంచాయతీలో పట్టాభూమిలో ఇల్లు నిర్మించుకోని డోర్ నంబర్ 8-44(అసైన్‌మెంట్ నెం.44)లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. కాగా గత ప్రభుత్వ రికార్డుల కంప్యూటరీకరణలో భాగంగా తమ స్థలం పొరపాటున ప్రభుత్వ స్థలంగా నమోదైందన్నారు. ఈ విషయమై గత పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోగా 363 చదరపు గజాల స్థలంలో గత 22ఏళ్లుగా ఇంటిలో నివాసం ఉంటున్నట్లు పంచాయతీ రికార్డుల్లో నమోదై ఉందని ధ్రువీకరిస్తూ 2021 మార్చిలో యాజమాన్య ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారని చెప్పారు. తమకు చదువు రానందున ఆ పత్రంలో హద్దులు పేర్కొనలేదని గుర్తించలేకపోయామన్నారు. ఇటీవల ఆ పత్రాలు చదివిన వారు హద్దులు రాయించమని చెప్పగా ప్రస్తుత కార్యదర్శి వాణికి గత సెప్టెంబర్‌లో హద్దులతో కూడిన యాజమాన్య ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. వాణి స్పందించకపోవడంతో గత నెల 28న మరోసారి కలిసి అడగగా వృద్ధులమని చూడకుండా తమపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా గత కార్యదర్శి మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాన్ని ముక్కలుగా చింపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 3న ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. వాణిపై పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామఅన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. కాగా ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వాణి వివరణకై ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎంపీడీఓ శర్మను వివరణ కోరగా తను పనులపై బయటకు వెళ్లాలని, ఫిర్యాదు తనకు అందలేదని చెప్పారు.

అదనపు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని గ్రామానికి చెందిన ఠాకూర్ రాజారాం సింగ్ గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పరిశ్రమ వల్ల గ్రామంలో మంచి నీరు పూర్తిగా కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణాలకు సంబంధించి కోర్టులో కేసు కూడా పెండింగ్‌లో ఉందన్నారు. గ్రామ పంచాయతీ నుంచి అక్రమంగా అనుమతులు ఇస్తే నిరసన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న రాజారాం సింగ్

ఘనంగా శత కోటి పారాయణ మహాయజ్ఞం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయి సన్నిధి షిర్డీ సాయిబాబా దేవాలయంలో సాయి గోకులంలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం గురువారం శ్రీ లలితా సహస్రనామ శత కోటి పారాయణ మహాయజ్ఞం ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 17, 18 తేదీల్లో నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా మహాసభల కరపత్రాలను మిర్యాలగూడ పట్టణంలో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ మహాసభలకు మేధావులు, యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి, అనిల్, అఖిల్, బన్నీ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఈనెల 17, 18 తేదీల్లో నల్లగొండలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 45వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్, విగ్నేష్, అభిషేక్, విశాన్, మహేష్, హర్షిత, పింకీ, అశ్విని, త్రివేణి, ప్రియాంక, అక్షిత పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

మిర్యాలగూడ టౌన్ : పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021లో కార్మికులకు వేతనాలను పెంచుతూ ప్రకటన చేసిందని, అయితే నాటి నుంచి నేటి వరకు కూడా పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన వేతనాలను ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, సీహెచ్ వెంకన్న, పారిశుద్ధ్య కార్మికులు మోహన్ నాయక్, అబ్రహాం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి, కోటయ్య, సుశీల పాల్గొన్నారు.

చోరీ యత్నంపై కేసు నమోదు

డిండి : ఇంటి తాళం పగుల గొట్టి చోరీకి ప్రయత్నించిన ఘటనలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ డిండి పట్టణంలో నివాసం ఉంటున్న లింగిరి సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం హైదరాబాద్‌కు వెళ్లాడు. పనిముగించుకొని తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగుల గొట్టి ఉండటాన్ని గమనించిన సత్యనారాయణ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమారాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ మేరకు సత్యానారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.రాజు తెలిపారు. గతేడాది డిసెంబర్ 9వ తేదిన సత్యనారాయణ ఇంటి ప్రక్కనే ఉన్న శ్రీరామదాసు మధుసూదనాచారి ఇంటి తాళం పగుల గొట్టి మూడు తులాల బంగారం, రూ. 15 వేలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

● మిషన్ భగీరథ సీఈ లలిత



మిషన్ భగీరథ ట్యాంకులు పరిశీలిస్తున్న అధికారులు

చింతపల్లి : గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడినివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ సీఈ లలిత ఆదేశించారు. గురువారం నసర్లపల్లి, గోడుకొండ్ల గ్రామాలలోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ విభాగలను ఆమె పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా ట్యాంక్‌లను పరిశీలించి అధికారులకు రానున్న వేసవిలో తాగు నీటి ఏద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. గతేడాది నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాల్లో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు. అన్ని గ్రామాల్లో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. తాగు నీరు వృథాకాకుండా గ్రామాల్లో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముందే గ్రామాల వారీగా సమీక్షించుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో గ్రామాల్లో ఓహెచ్ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా పది రోజులు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం జరుగుతుందని తెలిపారు.ఇందులో పంపుసెట్స్ రిపేర్స్ , పైప్ లైన్ లీకేజీస్ అన్ని బాగు చేయించుడం జరుగుతుందని తెలిపారు..వారి వెంట మిషన్ భగీరథ ఎస్ ఈ కృష్ణయ్య,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండీ అత్తర్, ఏఈఈ లింగం ఉన్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడటం అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ విద్యను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్ విద్యపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు నేటికీ విద్యపై సంపూర్ణ అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉచిత విద్యపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈనెల 3నుంచి 22 వరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ విద్య మాయలో పడకుండా, ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వర్కాల ఆదిరెడ్డి, నీరుడు సంజీవరెడ్డి, వెంకటేశ్వర నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

దేవరకొండ : బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 10న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఆ పార్టీ ముఖ్య నాయకులు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతేడాది రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించి రూ.63వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు .రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా నామమాత్రపు కేటాయి ంపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు వందల పనిదినాలు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని కోరుతూ దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ధర్నాకు దేవరకొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు నారి ఐలయ్య, నల్ల వెంకటయ్య, ఉడుగుండ్ల రాములు, నాగటి నాగరాజు, కావలి కృష్ణయ్య, నిరంజన్, శ్రీనివాస్, పెరిక విజయ్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హాలియా : గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'సే నో టూ డ్రగ్స్' అనే నినాదంతో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం పట్టణంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం యువతను చైతన్య పర్చాడానికి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ విద్య, ఉపాధి కల్పించాలని ఒక పక్క డీవైఎఫ్ఐ పోరాటాలు చేస్తూనే మరో పక్క గంజాయి, డ్రగ్స్ మహమ్మారీని నిర్మూలించడానికి కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు తరి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్, కార్తీక్, అరవింద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

హాలియా : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణానికి నల్లగొండ చంద్రయ్య, మంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్, నల్లగొండ డీఈఈ నల్లగొండ ఆంజనేయులు రూ. 1.116 లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు మోహన్‌రావు, కాకునూరి నారాయణ గౌడ్‌కు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాత ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్‌రావు, కాకునూరి నారాయణ గౌడ్, గోనీ రాజా రమేష్ యాదవ్, వడ్డే సతీష్‌రెడ్డి, నడ్డి బాలరాజు యాదవ్, ఫౌండేషన్ సభ్యులు ఆకుల శ్రీను, లోకసాని శ్రీను, వనమాల కోటయ్య, శివ, కిరణ్, రాజేష్, సాయి, కిశోర్ తదితరులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

మిర్యాలగూడ : యాసంగి సీజన్‌లో యూరియా రైతులకు అందుబాటులో ఉందని ఏడీఏ భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని పీఏసీఎస్, ఎన్‌డీసీఎంఎస్, పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. యాసంగి సీజన్‌కుగాను సహకార కేంద్రాల ద్వారా యూరియా సరఫరా 4173 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ దుకాణాదారుల ద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించినట్లు తెలిపారు. యూరియాను రైతులు అధికంగా వాడినట్లయితే పంటకు తెగుళ్ల వస్తుందని, వ్యవసాయాధికారుల సూచనలతో యూరియాను తగినంత మోతాదులో వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సైదానాయక్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

సక్సెస్ అనేది నిరంతర ప్రక్రియ



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

పెద్దవూర : సక్సెస్ అనేది నిరంతర ప్రక్రియ అని ఒక్కరోజుతో వచ్చేది కాదని ప్రపంచ ప్రఖ్యాత మోటీవేటర్, వరల్డ్ రికార్డర్ ఇన్ మైండ్‌పవర్ టి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న 2501 మంది పైగా విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి బోయ సురేందర్‌రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన మోటీవేషనల్ టాక్ ఆన్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలంటే భయం వద్దని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తూ సాధనతోనే దేనినైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చునని తెలిపారు. ఏ రోజు చెప్పిన పాఠ్యాంశాలను అదే రోజు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం మీదే అని భరోసా కల్పించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి బోయ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు చదువును నేర్పిన పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ తరి రాములు, హెచ్ఎంలు సుదర్శన్, నారాయణరెడ్డి, డి.బాలోజీ, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రామాంజిరెడ్డి, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా : రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పట్టణంలోని ఆకాంక్ష హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆర్ దత్తు, బి అరవింద్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల జనవరి 27న దేవరకొండలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చినట్లు తెలిపారు. ఈనెల 7,8,9,10వ తేదీల్లో వరంగల్ జిల్లాలోని బొలికుంటలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, వైస్ ప్రిన్స్‌పాల్ ఎండీ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.